విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 28, అక్టోబర్ 2023

రైతుల కష్టాలను గుర్తించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - ఉరవకొండ : వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ కోతలు, సాగునీ రు అందక రైతుల పడుతున్న కష్టాలను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని రైతు సంఘం నాయకులు ఆరోపించారు. రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అలాగే సాగునీటిని అందించాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి బైకు జాతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కృష్ణమూర్తి, రైతు సంఘం సహాయ కార్యదర్శి మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బైకు జాతను ఉరవకొండ మండలం ముష్టూర్,ఇంద్రవతి,మోపిడి,అమిద్యాల,రాకెట్ల గ్రామాలతో పాటు విడపనకల్లు మండల పరిధిలోని ఉండబండ,పాల్తూరు,కరకముక్కల, హావలిగి,విడపనకల్ గ్రామాలలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎల్ సి,జిబిసి,హంద్రీనీవా కాలువల కింద సుమారు లక్ష ఎకరాలకు పైగా మిర్చి, పత్తి, వేరుశెనగ, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేశారన్నారు.ఎకరాకు మిరపకు 80 వేల రూపాయల పెట్టుబడి పెట్టారని,కౌలు రైతులు పెట్టుబడితో పాటు 20వేల నుండి 50 వేల వరకు ముందస్తు కౌలు చెల్లించి పంటలు సాగు చేశారని తెలిపారు.ప్రభుత్వ అధికారులు తుంగభద్రలో నీళ్లు లేనందున ఈ సంవత్సరం పంటలకు సాగునీరు ఇవ్వలేమని జూలై నెలలో ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీరు ఇవ్వగలమని అధికారులు ప్రకటించారన్నారు.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కౌలు చెల్లించి కాయ పూత దశలో ఉన్న మిర్చి పంటను ఏ విధంగా కాపాడుకోవాలని రైతాంగం దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుందని, ప్రభుత్వము ప్రజాప్రతినిధులు కనీసం రైతులకు భరోసా ఇచ్చే పరిస్థితిలో లేరన్నారు. స్టాండింగ్ పంటలు పూర్తయ్యేంతవరకు సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఖరీఫ్,రబీ సీజన్లోలో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని విద్యుత్ కోతలు లేకుండా 9 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు సీనప్ప,వెంకటేష్,మురళి,రవికుమార్, వీరంజినేయులు, పాల్గొన్నారు.

అన్యాక్రాంతం గురవుతున్న ప్రభుత్వ భూమి కాపాడండి

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సరస్వతి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి వెంకట రమణమ్మ, ఎంపీపీ సరస్వతి ఎంపీడీవో రంగారావు ఈఓఆర్డి జిలాన్ భాష సిఎస్టిటి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగుంటపల్లి సర్పంచ్ యుగంధర్ మాట్లాడుతూ ఎర్రగుంటపల్లి గ్రామం సమీపంలో కొండ ప్రాంతమైన ప్రభుత్వ భూమి ఉంది. ఈ కొండలో విద్యుత్ ఉత్పత్తి చేసే గాలి మరలు ఉన్నాయి. ఈ కొండ ఆధారంగా చేసుకొని గ్రామంలోని ప్రజలు, రైతులు పశువులు, గొర్రెలు మేపుకోవడానికి ఆధారంగా ఉంది. దీని మీద ఆధారపడి గ్రామ ప్రజలు రైతులు జీవిస్తున్నారు. అలాంటి భూమి గత సంవత్సరం, ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు కొండంత చదును చేసి అందులో షెడ్డు కూడా నిర్మించారని గొర్రెలు, పశువులు మేపే రైతులు చూసి చెప్తున్నారు. గతంలో కూడా కలెక్టర్ కి ఈ విషయంపై వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ విధంగా ప్రభుత్వ భూమి అన్యాక్రాంత ముకు గురైతే తమ గ్రామ ప్రజలు ఆ కొండను ఆధారంగా చేసుకొని జీవిస్తున్న వారు రోడ్డు పాలవుతారు అన్నారు. కావున రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిన పరిశీలించి కోట్లు విలువ చేసే భూమిని ఆ కొండ ప్రాంతాన్ని పరిరక్షించి పేద ప్రజలు రోడ్డున పడకుండా పరిరక్షించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో, సిఎస్టిటి లకు వినతి పత్రం అందజేశారు.

తాగునీటి ఇబ్బందులపై జడ్జికి ఫిర్యాదు

విశాలాంధ్ర -ఉరవకొండ: ఉరవకొండ పట్టణం పాతపేట కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని 8 రోజులకు ఒకసారి కూడా నీరు సరఫరా కావడం లేదని వస్తున్న నీళ్లు కూడా కలుషితం అవుతున్నాయని, దీనివల్ల అనేకమంది అనారోగ్యాలకు గురవుతున్నామని పలుమార్లు అధికారుల దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లినప్పటికీ కూడా వారు స్పందించడం లేదని 500 కుటుంబాలు ఉన్న ఈ కాలనీలో ప్రజలందరూ తాగునీరు అందక గత నాలుగు సంవత్సరాలుగా ఇబ్బందులకి గురి అవుతున్నారని,తాము పడుతున్న ఇబ్బందులను గుర్తించి న్యాయం జరిగేలా చూడాలని ఉరవకొండ కోర్టు సివిల్ జడ్జికి పాతపేట కాలనీ వాసులు శుక్రవారం కోర్టులో వినతి పత్రాన్ని అందజేశారు.

ఘనంగా అమర వీరుల వారోత్సవాలు

విశాలాంధ్ర -అనంతపురం వైద్యం : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈరోజు జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు దైనందిన విధులలో వినియోగించే ఆయుధాలు, పరికరాలు మరియు రికార్డుల నిర్వహణ గురించి విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి థియేటర్ లో పోలీసు పరాక్రమాలు తెలియజేసే " క్రాక్ " చిత్రాన్ని శుక్రవారం ప్రదర్శించారు. ఈ చిత్రంలో హీరో రవితేజ పోలీసు అధికారిగా పరాక్రమ విధులు నిర్వర్తించడం ప్రేక్షకుల్ని ఆలోచింపజేసింది. ఈ చిత్ర ప్రదర్శన కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, స్థానిక కె ఎస్ ఎన్ మరియు విశ్వభారతి పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా...విద్యార్థులకు గాయాలు

విశాలాంధ్ర -కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం పట్టణంలో నారాయణ టెక్నో పాఠశాలకు ఆటోలో వెళుతున్న విద్యార్థులకు శుక్రవారం ప్రమాదం జరిగింది. ఉదయం స్థానిక బళ్లారి రోడ్డు లోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఐదుగురు విద్యార్థులతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది.ఈ సంఘటనలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి.వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో అనంతపురం తీసుకెళ్లారు.గాయపడిన వారిలోవిహాన్,రోహన్,తన్వి చిన్నారులున్నారు. వీరంతా ఒకటి, రెండు తరగతిలో చదువుతున్న వారే. స్థానిక నారాయణ టెక్నో స్కూల్లో చదువుతున్న విద్యార్థులు ఇంటి నుంచి ఆటోలో వెళుతుండగా ప్రమాదం జరిగింది. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి చికిత్స అందించారు. కళ్యాణదుర్గం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర -ఆత్మకూరు: వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూరు మండలం సనప గ్రామంలోగ్రామీణ ప్రాంతాల్లో పేదలను రక్షించడానికి ఉపాధి హామీ పనులను వెంటనే చేపట్టాలని. వలసల నుండి రక్షించాలని గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం సనప గ్రామం సచివాలయంలో పంచాయతీ సెక్రెటరీ, కీర్తన కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సనప నీళ్లు పాల రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడునియోజకవర్గం ఉప అధ్యక్షుడు బి.రామాంజనేయులు, ముత్యాల, ఈశ్వరయ్య, తాతయ్య ,మధు, తదితరులు పాల్గొన్నారు.

3.64లక్షలు సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర -రాప్తాడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారీ చేయడానికి 3.64 లక్షల విలువచేసే వంట పాత్రలు,అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు క్రీడా సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిత్రెడ్డి జయలక్ష్మి, ఎంఈఓలు, హెచ్ఎం నరసింహులు, వైసీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిత్రెరెడ్డి సత్తిరెడ్డి, సర్పంచ్ ఆనందరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

విశాలాంధ్ర -ఉరవకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అనంతపురం వారు నిర్వహించిన అండర్ 17, మరియు 14 బాల, బాలికల విభాగాల పోటీలలో ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం పాల్తూరు ప్రభుత్వ హైస్కూల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు,రమేష్ బాబు తెలిపారు. ఈ పోటీలలో జిల్లావ్యాప్తంగా ఉన్న దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని పాల్తూర్ హైస్కూల్ కు చెందిన క్రీడాకారులు అండర్ 17 విభాగంలో అభిషేక్ ఉమేష్ కుమార్ స్వామి శాంతి మేఘన సుకన్య అండర్ 14 విభాగంలో నందు వినయ్, జుబేదాబాను శశికళ, ప్రియాంక లు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సర్వమంగళ మాట్లాడుతూ అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు విద్యతోపాటు క్రీడలలో కూడా పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది శ్రీనివాసరావు, ఎర్రి స్వామి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర -అనంతపురం వైద్యం: పిఎంఈజిపి, స్టాండప్ ఇండియా పథకాల కింద లక్ష్యానికి అనుగుణంగా విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన 46వ జిల్లా పరిశ్రమలు , ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ , ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ, డిఐఈపిసి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టాండప్ ఇండియా పథకం కింద పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల ద్వారా ఋణాలను అందించేలా అన్నిరకాలుగా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, సోషల్ వెల్ఫర్ జెడి మధుసూదన్ రావు, ఎల్డిఎం సత్యరాజ్, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ అన్నాదొర, ఏపిఐఐసి డిజెడ్ఎం నాగార్జున రావు, ప్యాప్సి ప్రెసిడెంట్ శేషాంజనేయులు, ప్యాప్సియ ప్రతినిధి నాగరాజు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్..డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వ తేదీలోపు తెలియజేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఎస్ఎస్ఆర్-2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి విడుదల చేశారు. జిల్లాలో ఓటర్లు 19,77,660 ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా జిల్లాలో 19,77,660 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 2,213 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,85,652 మంది, మహిళా ఓటర్లు 9,91,776 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 232 మంది ఉన్నారన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ లో భాగంగా ఓటర్ల జాబితాలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వ తేదీలోపు తెలియజేయాలన్నారు.అర్హులై,ఎవరికైనా ఓటర్ జాబితాలో పేరు రాకపోయినా, వారి పేరు తొలగించినా ఆన్లైన్ ద్వారా కూడా క్లెయిమ్స్, అభ్యంతరాలు తెలియజేయవచ్చున్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు డ్రాఫ్ట్ పబ్లికేషన్లను విడుదల చేసి ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఈడిటీలు సుజాత, వెంకటేష్, సువర్ణ, రామకృష్ణ, నాగేంద్ర, విజయకుమార్, మునీంద్ర పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికుల ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఏ మల్లికార్జున మాట్లాడుతూ ఏ వన్ కాంట్రాక్ట్ ఏజెన్సీ వారు ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో మేరకు ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటి నుంచి ఐదో తారీకు లోపల జీతాలు చెల్లించి పీఎఫ్ ఈ ఎస్ ఐ సక్రమంగా జమలు చేసి తగు సమాచారమే ఇవ్వాలని కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వము, వైద్య అధికారులతో కాంటాక్ట్ ఏజెన్సీ వారు కల్పిస్తామని అగ్రిమెంట్ చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయించిన కేటాయించకపోయిన ప్రతి నెల ఆరు నెలల పాటు జీతాలు చెల్లిస్తామని యం వో యు అగ్రిమెంట్ లో ఉన్నప్పటికీ కూడా ఇప్పటికి దాదాపు మూడు సంవత్సరాల పైబడి ప్రతి మూడు మాసాలు జీతాలు పెండింగ్లో ఉంచి కార్మికులను ఆర్థిక ఇబ్బందులు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయాలపై ప్రభుత్వ అధికారులను జిల్లా కలెక్టర్ కి కార్మిక సంక్షేమ అధికారి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు వద్ద కాంట్రాక్టు ఏజెన్సీ వారు యూనియన్ నాయకులు గత మూడు నెలలుగా సంప్రదింపులు జరుపుతూ ఉన్నా కాంట్రాక్టు ఏజెన్సీ వారు రాతపూర్వకంగా ఈనెల ఆఖరికి అన్నీ చెల్లిస్తామని మూడు నెలలుగా ఇదే మాట చెబుతూ దాటవేస్తూ న్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి డి.మనోహర్ మెడికల్ కాలేజ్ గౌరవాధ్యక్షులు వై వెంకటేష్ , సూపర్ స్పెషాలిటీ శానిటేషన్ మరియు సెక్యూరిటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - అనంతపురం: నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్య మని ఎమ్మెల్యే అనంత వెంకట్రామి రెడ్డి అన్నారు. అనంతపురం నగర సుందరీ కరణలో భాగంగా నగరంలోని 37వ డివిజన్ పరిధిలోని రాంనగర్ పార్కు నందు రూ.27 లక్షలతో పార్క్ సుందరీకరణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు.ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనంతపురం జిల్లా కేంద్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు.ఇప్పటికే నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు పూర్తి కావచ్చాయని, రానున్న రెండు నెలల్లో అంతర్గత రోడ్లతో పాటు డ్రైనేజ్ పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. మన అనంత సుందర అనంత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పలు పార్కులను అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ వసీం,డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు జ్వాలాపురం శ్రీకాంత్, వైయస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి నాయకులు రామిరెడ్డి,శ్రీనివాసులు,ప్రభాకర్ రెడ్డి,మనోహర్ రెడ్డి, రామాంజనేయులు,హరినాథ్ రెడ్డి,రాయుడు,నాగభూషన్, పెద్దక్క,గంగాధర్, పాల్గొన్నారు.

వలసలు నియంత్రించి ఉపాధి పనులు కల్పించాలి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : వలసలు నియంత్రించి ఉపాధి పనులు వెంటనే కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగనమల నియోజవర్గ కార్యదర్శి మల్లెల శ్రీనివాసులు డిమాం డ్ చేశారు.శుక్రవారం ది కొట్టాల పల్లి,దంతులూరు,నీలంపల్లి చెదుల్లా,రోటరీపురం సచివాల యంలో వినతి పత్రాన్ని సచివాలయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ,అధ్యక్ష కార్యదర్శులు ఎస్ గంగయ్య తిరుపతయ్య, నరసయ్య ,రంగయ్య పాల్గొన్నారు.

కరువు మండలం గా ప్రకటించండి

విశాలాంధ్ర - తాడిపత్రి : తాడిపత్రి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఎర్రగుంటపల్లి సర్పంచ్ యుగంధర్ తేరన్నపల్లె సర్పంచ్ రవిచంద్ర చౌదరి వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి మహితా కిరణ్ ప్రభుత్వం నుండి రైతుల కు వచ్చే పథకాల గూర్చి వివరించారు. ఈ సందర్భంలోనే ఎర్రగుంటపల్ సర్పంచ్ యుగంధర్, తేరన్న పల్లి సర్పంచ్ రవిచంద్ర చౌదరి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఖరీఫ్ సీజన్లో పత్తి, కొర్ర, ఆముదాలు, కంది పంటలు సాగు చేశారు. వర్షాలు కురవక తీవ్రంగా నష్ట పోతున్నారు. అలాగే రబీలో కూడా పప్పు సెనగ, ధనియాలు, తెల్ల కుసాలు, సన్ ఫ్లవర్ తదితర పంటలు సాగు చేస్తారు. అక్టోబర్ మాసం పూర్తి అవుతున్న వర్షాలు కురవకపోవడంతో రైతులంతా దిగాలు చెందుతున్నారు. అలాగే హెచ్ఎల్సి జేఈ అధికారిని సాగునీటికి నీరు విడుదల చేయాలని కోరగా ఈ సంవత్సరం త్రాగునీటికి మాత్రమే నీరు వదులుతామని సాగుకు నీటి వదలమని మండల సర్వసభ సమావేశంలో చెప్పారు. కావున వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి తాడిపత్రి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిఫారసు చేయాలని కోరారు.

8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్

- కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి
- రాష్ట్రంలో పరిశ్రమలను తాకట్టు పెడుతున్న జగన్మోహన్ రెడ్డి
- ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,ఏఐవైఎఫ్, పిడిఎస్యు టీఎన్ఎస్ఎఫ్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని ఎన్జీఓ భవన్లోవిద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివలు మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్కి పిలుపునిచ్చామన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు..కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు.. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని భయపెట్టారు. రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో పురోగతి లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 8వ తేదీ వరకు జిల్లాలో అన్ని మండలా నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు పత్రిక సమావేశాలు సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపే సహకరించాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు రాయుడు, నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కుమార్ నాయక్, పి డి ఎస్ యు నియోజకవర్గ నాయకులు మహేంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు నవనీత్ రెడ్డి, మల్లికార్జున, చిరంజీవి, సుదీప్, జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్, వివేక్, అనిల్, లోకి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రాణహాని

ఎంపీమాధవ్ నోరు అదుపులో పెట్టుకో : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనంతపురం: రాష్ట్రంలో జగన్ సీఎం అయ్యాక ఆరాచక పాలన నడుస్తోందని, అప్రజాస్వామ్య కంగా వ్యవహరిస్తూ, రాష్ట్రంలో ప్రతిపక్షాలను అనగ తొక్కుతున్నారని, సీఎం ఆత్మ విమర్శ చేసుకోవాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వి. ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజమండ్రి కారాగారంలో చంద్రబాబు భద్రతపై అనేక అనుమానాలు ఉన్నాయని, ఆయన జడ్జికి అందించిన లేఖలో పేర్కొన్నారని, డ్రోన్ కెమెరాతో బాబు కదలికలను పరిశీలిస్తున్నారన్నారు. ఒక ఖైదీ పెన్ కెమెరాతో తిరుగుతున్నారని, చంద్రబాబుకు ఏమైనా జరిగితే సీఎం జగన్ బాధ్యత వహించాలన్నారు. అక్కడ గంజాయి స్మగ్లర్లు, నక్సల్స్, కరుడుగట్టిన 750 మంది నేరస్తులు ఉన్నారని, బాబును వెంటనే ఇతర రాష్ట్రాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఎంపీ గోరంట్ల మాధవ్ ఇష్టారాజ్యంగా మాట్లాడడం తగదని, అదృష్టం కలిసి వచ్చి ఎంపీ అయ్యావని హుందాగా మాట్లాడాలని హితవు పలికారు. జగన్ రెడ్డి మెప్పుకోసం నీవు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు ఛీ కొడతారని, నీ భాష ఎలా ఉంటుందో నీ కుటుంబ సభ్యులను అడగాలని సూచించారు. రేపు అధికారంలోకి వస్తే చంపేస్తానంటావా నీవు శృతిమించి మాట్లాడుతున్నావని..నిన్ను జిల్లా ప్రజలు క్షమించరన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రధానమంత్రి, కేంద్రమంత్రి, జోక్యం చేసుకుని, రాజమండ్రి జైలు సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో 13 మంది కూలీలు దుర్మరణం చాలా బాధాకరమ నీ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆదుకొని రూ.10 లక్షల ఇవ్వాలని సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున ప్రభుత్వానికి సిపిఐ పార్టీ ద్వారా డిమాండ్ చేశారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కరువులకు నిలయమైనటువం టి రాయలసీమలోని కర్నూలు జిల్లా, అనంతపురం జిల్లా, సత్య సాయి జిల్లా లు వర్షాలు రాక అధిక వర్షాల వల్ల అతివృష్టి అనావృష్టి అనే విధంగా జిల్లా రైతులు వ్యవసాయ కూలీలు ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి గురు స్వామి, తిప్పే స్వామి, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి నరసింహులు, పట్టణ ఇంచార్జ్ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించండి

విశాలాంధ్ర-పుట్లూరు: మండలంలోని అరకటవేముల గ్రామ సచివాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. రాయలసీమ జిల్లాలలో నెలకొన్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల నుండి వ్యవసాయ కూలీలను,రైతులను

ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెద్దయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, ఓబులపతి,మహిళా సమైక్య మండల కార్యదర్శి శాంతకు మారి,పెద్ద కొండయ్య, ఆదెన్న యాదవ్,ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై భౌతిక దాడులు గర్హనీయం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటం సరైన విధానం కాదని, గోరంట్ల మండల కేంద్రంలో ఈ-వార్త ఎండి, సీనియర్ జర్నలిస్ట్ బీరే ఈశ్వర్ పై దారుణంగా దాడులు చేసి హత్యాయత్నానికి పాల్పటం అప్రజాస్వామికమని జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కరణం తిప్పేస్వామి, లింగప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి రవి, ఉపాధ్యక్షుడు వలిసాబ్, ఈసీ మెంబర్ మల్లికార్జునలు అన్నారు.రాజ్యాంగబద్ధమైన వాక్ స్వాతంత్ర్యాన్ని,పత్రికా స్వేచ్ఛను హరించడం జర్నలిజం రంగానికి గొడ్డలి పెట్టు అని అన్నారు.భౌతిక దాడులకు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేయడం సర్వత్రా గర్హనీయమన్నారు.పోలీసులు వెంటనే స్పందించి బీరే ఈశ్వర్ పై పట్టపగలు దాడులకు పాల్పడిన నిందితులను పట్టుకుని చట్ట పరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతు కూలీల వలసలు ఆపాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఖరీఫ్ పంట నష్టపోయిన రైతులు పొట్ట చేత

పట్టుకొని వలసలు వెళున్నారని, ఈక్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని వారిని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని రాంపురం, శెట్టూరు గ్రామ సచివాలయాల్లో అధికారులను కలిసి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రం ఇచ్చారు.కార్యక్రమంలోవ్య.కా.స. జిల్లా ఉపాధ్యక్షుడు బీటీ తిరుపాల్,కిష్టయ్య, నారాయణస్వామి, మహేష్, అక్కులప్ప, ఎర్రిస్వామి, రవి, కృష్ణమూర్తి,రఘువీరా,బికే శివలింగప్ప సీపీఐ తాలూకా నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 28, అక్టోబర్ 2023

అక్రమ బదిలీలు ఆపాలి

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట: ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత సమస్యను పరిష్కరించడానికి చేపట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు వెంటనే నిలిపివేయాలని శుక్రవారం ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను పని సర్దుబాటు పేరుతో నిబంధనలకు నీళ్లు వదిలి సుదూర ప్రాంతాలకు ఉపాధ్యాయులు బదిలీ చేయడం అన్యాయమన్నారు. సబ్జెక్ట్ టీచర్ కాని వారిని సైతం పని సర్దుబాటులో భాగంగా బదిలీ చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంప్లెక్స్, మండలం, డివిజన్ పరిధిలోనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని నియమ నిబంధనలు ఉన్న, వాటిని తుంగలో తొక్కుతూ డివిజన్ జిల్లా దాటి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులను పనిచేసే చోట నుండి బదిలీ చేయకూడదని నిబంధనలు ఉన్నా ఎంటిఎఫ్ ఉపాధ్యాయులను కూడా సుదూర మండలాలకు బదిలీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా ఇలా అక్రమ బదిలీలు జరిగాయని వీటన్నిటిని తక్షణం రద్దుచేసి నిబంధనలకు అనుగుణంగా పని సర్దుబాటు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ బదిలీలను వెంటనే నిలుపుదల చేయని పక్షంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పక్షాన ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు.

పాత్రికేయుల స్వేచ్ఛను కాపాడండి

ఈశ్వర్ పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర - ఓబులదేవరచెరువు : ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులకు వారి విధులు నిర్వహించేందుకు కూడా స్వేచ్ఛ లేకుండా పోతుందని వాటిని కాపాడేలా చర్యలు తీసుకోవాలని ఓడిసి మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు కలెక్టర్ అరుణ్ బాబును కోరారు.జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం నిర్వహించేందుకు శుక్రవారం ఓడి చెరువుకు వచ్చిన కలెక్టర్ అరుణ్ బాబును పలువురు స్థానిక రిపోర్టర్లు కలిసారు. ఈ సందర్భంగా.... గోరంట్లలో బీరే ఈశ్వర్ అనే (జర్నలిస్టు,ఎడిటర్)పై (శుక్రవారం ఉదయం) పట్టపగలు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి విచక్షణారహితంగా చితక బాధారన్నారు. దీంతో ఈశ్వర్ తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హిందూపురం నుంచి బెంగళూరు ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. దీంతో జర్నలిస్టు ఈశ్వర్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. గతంలో కూడా ఈశ్వర్ పై దాడులు జరగడంతో తీవ్ర గాయాల పాలయి ఇటీవల కోలుకున్నారన్నారు. ఇంతలోనే మరోసారి అతనిపై దాడి చేయడం హేయమైన చర్యగా అభి వర్ణించారు.వెంటనే ఈశ్వర్ పై దాడి చేసిన వారిని గుర్తించి అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేగాక మరోసారి ఇలాంటి సంఘటనతో పుట్టపర్తి జిల్లాలో విలేకరుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు.ప్రస్తుతం విలేకరులకు భద్రత లేకుండా పోతుంది అన్నారు.భవిష్యత్తులో విలేకరులపై దాడులు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ప్రస్తుతం ఈశ్వర్ పై జరిగిన దాడి చాలా బాధాకరమని,ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక రిపోర్టర్లు కలెక్టర్ను కోరుతూ సమస్యతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందించారు.

సీపీఐ ఖండన

పెనుకొండ : పెనుకొండ పట్టణం నందు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు పాత్రికేయులతో మాట్లాడుతూ శుక్రవారం గోరంట్ల మండల కేంద్రంలో పత్రికా విలేకరి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. గోరంట్ల మండల కేంద్రంలో ఈ వార్త పత్రికా విలేకరి ఈశ్వర్ పై గుర్తుతెలియని వ్యక్తులు కట్టెలతో ఇనుప రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరచడం జరిగింది. మరి విలేకరిపై జరిగినటువంటి దాడి ని మేము ఖండిస్తూ ఈశ్వర్ పై దాడి చేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి ఈ దాడికి వెనుక ఉన్నటువంటి కుట్రను వెంటనే వెలికి చేయాలని, సిపిఐ గా కోరుతున్నాంఅని అన్నారు. దాడిని ఖండించిన తెదేపా నాయకులు...పత్రిక విలేకరి ఈశ్వర్ పై జరిగిన దాడిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత తీవ్రంగా ఖండించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పార్థసారధి కూడా బి కే పార్థసారధి కూడా తీవ్రంగా ఖండించారు.

కల్వర్టులకు మరమ్మత్తులు చేయించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో వలు వీధుల్లో మురికి నీటి కాలువలపై వేసిన కల్వర్టులు సిద్దిల వ్యవస్థకు వచ్చాయని వాటిని మరమ్మత్తులు తక్షణమే చేయించాలని మానవ హక్కుల సంఘం నాయకులు పాపన్న ఈవో ఆర్ డి సిద్ధారెడ్డికి, ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వినత పత్రం అందజేసి కోరారు. ముస్లిం కాలనీలో ఉర్దూ పాఠశాల ముందర రోడ్డుపైన వేసిన కల్వర్టు పూర్తిగా దెబ్బతినిందని, పాఠశాలకు వెళ్లే పిల్లలకు ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. అలాగే ఎస్సీ కాలనీలో గంగమ్మ గుడి వద్ద మేదర వీధిలో జామియా మసీదు వద్ద కల్వర్టు లేక రోడ్డుపైనే మురుగునీరు పాడడంతో అటుగా వెళుతున్న రైతులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఎస్సీ కాలనీలో మురుగు నీటి కాలువలు లేక రోడ్లమీదనే మురుగనీరు పోతున్నాయని, వడ్డెర వీధిలోనే నాగుల కట్ట వద్ద కల్వర్టు పూర్తిగా దెబ్బతినిందని, వీటి మరమ్మత్తుల పనులు వెంటనే చేపించాలనే ఆయన్ని కోరారు. అలాగే ఉర్దూ పాఠశాలలో విద్యుత్ ట్రాన్స్ఫారం చేతికి అందే ఎత్తులోనే ఉండడంతో పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన వీటి గురించి పట్టించుకోలేదని, తక్షణమే ఈ ట్రాన్స్ఫార్మ ని మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, నాగేంద్ర, ఎల్లమ్మ, పెద్దన్న, ఆంజనేయులు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించాలి

విశాలాంధ్ర - ఓబులదేవర చెరువు : పుట్టపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఏడాది వేరుశనగ పంట ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల్లో కూరుకు పోతున్నారని వీరిని ఆదుకునే విధంగా ప్రభుత్వం వెంటనే రుణమాఫీనీ ప్రభుత్వం ప్రకటించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు ఇతర నాయకులు సుధాకర, నాగరాజు, వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు లేక వేరుశనగ పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో ప్రతి ఏడాది నష్టపోయిన రైతులు అప్పులు చేయాల్సి వస్తుందని, దీంతో గత్యంతరం లేక కొంతమంది రైతులు ఆత్మహత్యకు పాల్పడాల్సి వస్తోందన్నారు.రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి వెంటనే రుణమాఫీ ప్రకటించాలని ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కోరారు.

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం...కారు సీజ్

విశాలాంధ్ర-గోరంట్ల:జిల్లా ఎస్పీ ఎస్ వి.మాధవ రెడ్డి ఆదేశాలమేరకు, పెనుకొండ డి.ఎస్.పి హుస్సేన్ పీర ఆధ్వర్యములో భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని కారు సీజ్ చేసినట్లు గోరంట్ల సీఐ సుబ్బరాయుడు తెలిపారు, రాబడిన సమాచారము మేరకు గురువారం 26 వతేదీ రాత్రి సుమారు 11.00 గంటల సమయములో తెలంగాణ రాష్ట్రం, గద్వాల్ జిల్లా, బొంకురు గ్రామము ఉండవల్లి మండలానికి చెందిన వడ్డే ప్రతాప్ (36) తండ్రి హనుమంతు అను వ్యక్తి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 50 బాక్సుల మద్యం, (4800 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విక్సి (90 ఏం ఎల్), మద్యం టెట్రా పాకెట్లు) అక్రమంగా కర్నాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి నెంబర్ ఏ పి 09-సి సి -4969 నంబరుగల హుందాయ్ వర్ణ కారులో తరలిస్తుండగా, గోరంట్ల మండలం, పాలసముద్రం క్రాస్ వద్ద , అతనిని అరెస్టు చేసి, మద్యం మరియు కారు స్వాదినపరుచుకుని, అతనిని పెనుకొండ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు, కర్ణాటక ప్రాంతం నుండి కర్ణాటక మద్యం తరలించిన విక్రయించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ సుబ్బరాయుడు కోరారు.

గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని కొలిమి రోళ్లపల్లె గ్రామ నివాసి టిడిపి సీనియర్ కార్యకర్త ఉప్పుతోళ్ల ఆదినారాయణ(66) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మేరకు మృతుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్త అవడంతో తమ అభిమాన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో జైలుకు వెళ్ళినప్పటి నుండి మృతుడు మనోవ్యాదికి గురై శుక్రవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి టీవీ న్యూస్ చూస్తు, హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు, మున్నీరయ్యారు. మృతునికి టిడిపి నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించి, మృతుని కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చరవాణి ద్వారా పరామర్శించి, టిడిపి పార్టీ మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి మనో ధైర్యాన్నిచ్చారు.

బీజేపీ నాయకులకు సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: భారతీయ జనతా పార్టీ ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో జిల్లా కమిటీలో ఎన్నికైన నాయకులను మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ సూచనల మేరకు జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నారాయణస్వామి యాదవ్, మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన ఎస్.నబి రసూల్ పట్టణ శాఖ తరపున సన్మానించడం జరిగింది. ఘనంగా శుక్రవారం సన్మానించడం జరిగింది. ఆధ్వర్యంలో జిల్లా కమిటీ లో ఎన్నికైన నాయకులను సన్మానించడం జరిగింది గౌరవనీయులు ధర్మవరం మాజీ శాసనసభ్యులు గోనుగుంట్ల సూర్యనారాయణ అన్న గారి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నారాయణ స్వామి యాదవ్, మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఎస్.నబిరసూల్లను పట్టణ శాఖ తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు, రూరల్ అధ్యక్షుడు అరవింద రెడ్డి,సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గొట్లూరు చంద్ర,ప్రధాన కార్యదర్శులు రాప్తాటి రాము,దుస్సా కృష్ణ,సీనియర్ నాయకులు బోడగల గిరిధర్, పూజారి మల్లికార్జున,సిద్దయ్యగుట్ట హరి,రాజారెడ్డి,బొల్లినేని సూర్యనారాయణ, తలారి గణేష్, మల్కాపురం బాబా, తిరంపురం కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 25న పౌర్ణమి గరుడసేవ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల పౌర్ణమి రోజున గరుడసేవను నిర్వహించే వాళ్ళమని, కొన్ని అనివార్య కారణాల వలన పౌర్ణమి గరుడ సేవను 2024 జనవరి 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. వారు మాట్లాడుతూ అక్టోబర్ 28వ తేదీన చంద్రగ్రహణం ఉండుట వలన, నవంబర్ 27వ తేదీ కార్తీక పౌర్ణమి కావడం వలన, డిసెంబర్ 23వ తేదీ ముక్కోటి ఏకాదశి వలన పౌర్ణమి గరుడసేవ కార్యక్రమాన్ని నిర్వహించలే కపోతున్నామని తెలిపారు. ఆ పౌర్ణమి గరుడ సేవను 2024 జనవరి 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున భక్తాదులు గమనించి, ఆ రోజున జరగబోవు పౌర్ణమి గరుడ సేవను విజయవంతం చేయాలని వారు కోరారు.

8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర-పుట్టపర్తి: విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనీ విద్యార్థి యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పుట్టపర్తి లోని ఎస్సి హాస్టల్ నందు విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్లజోడు పవన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లం రాజేంద్రప్రసాద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి, ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు రుద్దం శివకుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు భాస్కర్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి 1000 రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలకు సన్నదం అవుతున్నామన్నారు. కరోనా కష్టకాలంలో లక్షల మందికి ఆక్సిజన్ అందజేసి ప్రాణాలు నిలబెట్టిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టాలన్న ఆలోచన దుర్మార్గమన్నారు. లాభాలు వస్తున్నా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఉక్కు ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్పూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల చైతన్యం కల్పించి ఐక్యం చేస్తామన్నారు. కరువుకు నిలయమైన రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా, నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు.కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు.రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తన సొంత జిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో పురోగతి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నవంబర్ 8వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండల,నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ రెడ్డి, శేషం మహేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి ధర్మవరం శివ, ఆదర్శ్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష కుమార్,భగత్,పవన్,మోమిన్,నరసింహమూర్తి పాల్గొన్నారు.

ప్రమాదకరమైన ఎల్టిలైన్ మార్చండి

తహసిల్దార్, ఏఈలకు విన్నవించిన ప్రజలు..

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని సబ్ స్టేషన్ నుండి విల్లిగుండు కాలనీ వరకు ఉన్న ప్రమాదకరమైన ఎల్టి లైన్ను మార్చి జాతీయ రహదారి పక్కనుంచి వేయాలని తహసిల్దార్ బాబు, ఏఈ వెంకటేశులకు శుక్రవారం ఉదయం వేరువేరుగా వినతి ప్రతంను ప్రజలు అందజేసారు. 50 సంవత్సరాల క్రితం హిందూపురం నుండి లేపాక్షి మీదుగా చిలమత్తూరు వరకు ఎల్టీ లైను వేసారు. అయితే ఈ ఎలీ లైన్ కింద ప్రస్తుతం వంద కుటుంబాల వరకు జీవనం సాగిస్తున్నారు. ఈ ఇళ్లపై దగ్గరగా ఎల్టి లైన్ పోవడం వలన ఏదైనా విద్యుత్ మరమ్మతులు చేసుకోవాలంటే విద్యుత్ షాక్ తో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకు 20 మంది వరకు వివిధ ప్రమాదాల బారిన బడ్డారని వినతిలో పేర్కొన్నారు. ఇటీవలే ఓ కేబుల్ ఆపరేటర్ ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో వున్నారని తెలిపారు. ఈ విషయంపై ఏఈ మాట్లాడుతు ఈ ఎలీ లైన్ మార్పు కోసం ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా ఈ విషయంను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళతామని తహసిల్దార్ హామీ ఇచ్చారు.. అనంతరం కొంతమంది ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

అక్రమ అరెస్టులకు సీపీఎం నాయకులు నిరసన

విశాలాంధ్ర-ధర్మవరం : పెనుకొండ పట్టణంలో సిపిఎం నాయకులు చేపట్టిన పేద ఇళ్లకు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడం పట్ల గురువారం ధర్మవరంలోని సిపిఎం నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సీనియర్ నాయకులు సి ఐ టి యు పట్టణ అధ్యక్షులు ఆదినారాయణ, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ ను మాట్లాడుతూ పెనుకొండ పట్టణము నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గతంలో భూ పోరాటం చేయడం జరిగింది అని,అక్కడ గత ప్రభుత్వం అక్కడ పట్టాలు ఇచ్చిన ఆ స్థలాలన్నీ ఖాళీగా ఉన్నందున, ఆ స్థలాలలో పట్టాలివ్వాలని పేదవారందరితో ఆ స్థలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకోవడం జరిగింది అన్నారు. అక్కడికి ఎమ్మార్వో వచ్చి ఇక్కడ ఉన్న ఈ స్థలాలకి మీకు ఇక్కడే పట్టాలు ఇస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరల భూ పోరాటం చేసి అక్కడే గుడిసెలు వేసుకోవడం జరిగింది అని తెలిపారు. కానీ ఈనెల 27వ తేదీ తెల్లవారుజామున రెండు మూడు గంటల ప్రాంతంలో గుడిసెలు వేసుకున్న పేదవారిని సిపిఎం పార్టీ నాయకులు అయిన పెద్దన్న, హరి, రమేష్, గంగాధర్ వీళ్ళందర్నీ అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. అందుకే ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ ధర్మవరం సిపిఎం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మోకాలు మీద నిలిచి తమ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాళ్లు ఎవరు ఉండకూడదు, ఉన్నట్లయితే వాళ్లందరూ కూడా గ్రామ సచివాలయంలో ఇంటి కొరకు అప్లై చేసుకుంటే 90 రోజులలో ఇంటి పట్టా ఇస్తామని చెప్పినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే మూడు సంవత్సరాలు పైబడి అప్లై చేస్తున్నప్పటికీ ఇంతవరకు పేదవాళ్ళకి ఇక్కడ పట్టాలి వ్వలేదు అని మండిపడ్డారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలు చేస్తున్నటువంటి ఉద్యమకారులను అక్రమంగా అరెస్టు చేస్తూ, నిర్బంధిస్తూ ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు ఇబ్బందులకు భయపడేది లేదు అని, ఉద్యమాలు చేసి, ఇల్లు లేని నిరుపేదలందరకి ఇళ్ల పట్టాలు వచ్చేంతవరకు భూ పోరాటాలు కొనసాగిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా దళిత గిరిజనుల మైనార్టీ విలువైనటువంటి వర్గాలకు ప్రభుత్వం కుటుంబానికి రెండు ఎకరాలు లేదా మూడు ఎకరాలు భూమి ఇవ్వాలని సిపిఎం పార్టీ ధర్మవరం శాఖ రాష్ట్రప్రభుత్వానికి డిమాండ్ చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప, శేషంపల్లి మారుతి, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకట్ స్వామి, లక్ష్మీనారాయణ, షాక్షావలి పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవంను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణ అధ్యక్షులు జబీవుల్లా అధ్యక్షతన ఏఐటీయూసీ హిందూపురం పట్టణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి. బాబు మాట్లాడుతూ కార్మిక వర్గం సమస్యలపై ఏఐటియుసి రాజీలేని పోరాటలు నిర్వహిస్తున్నదని ఈనెల 31వ తేదీన ఎఐటియుసి కార్మిక సంఘం ఉన్న ప్రతి చోటా జెండా ఆవిష్కరణలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలచంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ముత్యాలప్ప, సురేష్, ఫ్రీకాట్ మిల్ నాయకులు అలీమ్, నారాయణరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకుడు గోవిందప్ప, ఎఫ్ఎన్ఓల సంఘం నాయకురాలు విజయలక్ష్మి, హేమలత, లలిత, భవన నిర్మాణ కార్మిక సంఘం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిని కరువు ప్రాంతంగా ప్రకటించండి

విశాలాంధ్ర-లేపాక్షి : పంటల చేతికి వచ్చే సమయంలో పూర్తిగా వర్షాలు రాకపోవడంతో అప్పులు చేసి ఈ ఏడాది సాగు చేసిన రైతన్నలను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లేపాక్షి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ కాటం బాబుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్, మారయ్య, నాగభూషణ ,నంజిరెడ్డి, బాలు, వెంకటేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘర్ ఘర్- కేసిసి అభియాన్ పథకంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని గుడ్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో శుక్రవారం నాడు రైతులకు, పిఎసిఎస్ సిబ్బం దికి ఘర్ ఘర్ కేసీసీ అభియాన్ పథకముపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ పురుషోత్తం, సీఈవో నారాయణస్వామి మాట్లాడుతూ పల్లె ప్రగతికి, రైతుల అభివృద్ధి ధ్యేయం కొరకే ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి డిసెంబర్ వరకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. పిఎం కిసాన్ లబ్ధిదారులై కెసిసి లేనిచో, సత్వరమే కేసిసి ద్వారా రుణ సహాయం అందించడం జరుగుతుందన్నారు. నా బోర్డ్ ఆదేశాల మేరకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి ఘర్ ఘర్ కెసిసి అభియాన్ యొక్క వివరాలను మరింతగా వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగ భద్రప్ప, నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నవరత్నాలు వారికి తప్పక అందిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: నవరత్నాలు పథకాన్ని అర్హులైన వారికి తప్పక అందిస్తామని హౌసింగ్ ఏఈ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వార్డులలో నవరత్నాలు పథకం కింద ఇంతవరకు ఇంటి పట్టాలు తీసుకొని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్న వారందరికీ కూడా సమావేశాన్ని నిర్వహించామని,ఇలా నిర్మాణ పురో గతిపై వివరాలను కూడా సేకరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో కోటిరెడ్డి బ్రాలెడ్డి,వార్డు కమ్యూనిటీ కార్యదర్శులు, వర్క్ ఇన్స్పెక్టర్లు ,హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు రాంనగర్ లో గల కోదండ రామాలయం దేవాలయంలో ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సేవా భారతి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తిరుమలేశు, నరేష్ బాబు, దాసరి రామన్న, రవీంద్ర దాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్షవాతమునకు ప్రత్యేక వైద్య నిపుణులచే సలహాలు,సూచనలు,వైద్య చికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో వెన్నెముక నొప్పి, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, భుజాల నొప్పులు, కీళ్ల నొప్పులు, పక్షవాతం,లివర్, గాల్ బ్లాడర్, కిడ్నీ సమస్యలు, కడుపు నొప్పి,వినికిడి లోపం(చెవుడు) గల సమస్యలను ప్రముఖ హైదరాబాద్ ఆర్తో న్యూరో, ఆక్యుప్రెజర్ వైద్య నిపుణులు గురూజీ జైశ్రీరామ్ తో వైద్య చికిత్సలను అందించి పరిష్కారం చూపబడునని తెలిపారు. వైద్య చికిత్సలు కొరకు వచ్చువారు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ ను తెచ్చుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8142354641 లేదా 9291644940 లేదా 9985269254 లేదా 630289 3960కు సంప్రదించాలని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కుదుట పరచుకోవాలని వారు తెలిపారు.

సెస్ పై ఇన్విజిలేటర్లకు శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం డివిజన్ స్థాయిలో పట్టణంలోని శ్రీ సత్య కృపా డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు, రేగాటిపల్లి రోడ్డు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులకు, శుక్రవారం వేరువేరుగా సేస్ పై ఫీల్డ్ లెవెల్ విద్యార్థుల ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ గోపాల్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీన సెస్ సర్వేలో భాగంగా మూడవ, ఆరవ, 9వ విద్యార్థులకు అనగా ఎంపికైన పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మాత్రమే ఈ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణపై డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇన్విజిలేటర్లుగా విధులు కొనసాగిస్తారని తెలిపారు. ఈ ఫీల్డ్ ఇన్విజిలేటర్సు ధర్మవరం, తాడిమర్రి, చెన్నై కొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలలోని పాఠశాలల్లో సర్వే నిర్వహించుటకు నియమింపబడ్డారని తెలిపారు. ఈ ఇన్విజిలేటర్లు ఆయా పాఠశాలలో సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని రామగిరి, కనగానపల్లి, చెన్నై కొత్తపల్లి, తాడిమర్రి, ధర్మవరం ఎంఈఓ లు, సీఆర్పీలు కూడా పాల్గొన్నారు.

అనధికారికంగా కొండపైకి రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని దుద్దేబండ గ్రామం నందు ప్రభుత్వం యొక్క ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. సచివాలయ కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శిని వివరణలుగా రోడ్డు ఎవరు నిర్మిస్తున్నారు కనీసం రోడ్డు నిర్మిస్తామని అప్లికేషన్ కూడా ఇవ్వలేదు, వాటి మీద పరిశీలన చేస్తామని, మా దృష్టికి రాలేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

అమ్మాయిలు మిస్సింగ్.. కేసు నమోదు

విశాలాంధ్ర-కదిరి: కదిరి మండల పరిధిలోని సున్నపుగుట్ట తండాకు చెందిన ఇద్దరు మైనర్ బాలికలు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ వెంకటబసయ్య తెలిపారు. నిన్నటి సాయంత్రము 7:30 సమయములో కదిరి మండలము సున్నపుగుట్ట తండా గ్రామానికి చెందిన వి. నందిని బాయి (16), 9వ తరగతి (వాల్మీకి స్కూల్) ఆమె పిన్ని కూతురు సంజన బాయ్ వయస్సు (15) అమ్మాయిలు ఇరువురు కలిసి వాళ్ల కుటుంబ సభ్యులతో షాపింగ్ నిమిత్తము కదిరి టౌన్ లో చౌక్ బజార్ కు వచ్చిన కొద్దిసేపటికి ఇద్దరూ కలిసి పూల కోసమని చెప్పి బయటకు వెళ్లారని ఎక్కడికి వెళ్లారో తెలియదని నందిని భాయ్ తల్లి కళావతి భాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ కు సీపీఐ వినతి

విశాలాంధ్ర-ఓడీసీ రూరల్: శుక్రవారం మండలంలోని ఇనగలూరు గ్రామపంచాయతీ పొలం సర్వేనెంబర్ 380-2లలో అర్హులైన పేదలు 2సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ఆంజనేయులు అధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజే శారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చలపతి, నాయకులు సుధాకర్, రామాంజులు, దేవేంద్ర, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి...జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : జగనన్నకు చెబుదాం.. స్పందన" కార్యక్రమంలో ప్రజలు వినతుల పై ప్రత్యేక దృష్టి సారించి, సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఓబుళదేవరచెరువు మండల కేంద్రంలోని శ్రీ వెంకట సాయి ఐటీఐ కళాశాలలో శుక్రవారం మండల స్థాయి "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ టీ.ఎస్. చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డీఓ భాగ్య రేఖ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుతాం - స్పందన కార్యక్రమానికి 120 పైగా వినతులు అందినట్లు చెప్పారు.వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసయ్య, హౌసింగ్ పీడీ చంద్రమౌళీ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, సర్పంచులు గోవిందు, చిట్వేల్ బాబా ఫక్రోద్దీన్, జగన్మోహన్ చౌదరి,రామచంద్రారెడ్డి, మజీద్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, అగ్రీ అడ్వైజ్ కమిటీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తుమ్మల షామీర్ బాష , వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయడమే ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయడమే మా ధ్యేయం అని శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వారు నారాయణ సేవలో భాగంగా 360 మంది రోగులకు భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు కూడా పంచి పెట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారములతో, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సులతో ఈ నారాయణ సేవా కార్యక్రమాన్ని తాము చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి వైద్యులు, నర్సుల చేతుల మీదుగా భోజన పంపిణీ కార్యక్రమాన్ని వారు చేపట్టారు.తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ సత్య సాయి సేవా సమితి వారికి రోగులు ఎంతగానో రుణపడి ఉన్నారని, వారికి ఈ నారాయణ సేవ ఒక వరంలాగా మారడం ఎంతో శుభదాయకమని తెలిపారు. ఇటువంటి సేవలు చేయడం పట్ల వారు శ్రీ సత్య సాయి సేవ సమితి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.